మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 354 మంగళవారం 13 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపే వరకు పోరాటం ఆగదు



3లో..

## కరెంట్ ఛార్జీల పెంపుపై కీలక ప్రకటన



మన గళం, అమరావతి : ఏపీలో కరెంట్ ఛార్జీలు పెంచుతున్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీంతో గృహ వినియోగదారులు ఆందోళన చెందుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇళ్లకు వస్తున్న కరెంట్ 2లో..

### వైసీపీ హయాంలో

## లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి



మన గళం, విజయవాడ: వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో 2లో..



### భారత్‌కు బలోచ్ లిబరేషన్

## ఆర్మీ కీలక సూచన

### పాకిస్థాన్ ఊసరవెల్లి లాంటిది, దానిని నమ్మొద్దని విజ్ఞప్తి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో సరిహద్దుల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది. రోజుల తరబడి వినిపించిన కాల్పుల మోతలు, బాంబు పేలుళ్ల శబ్దాలు ప్రస్తుతం వినిపించడం లేదు. 2లో..

### ముగిసిన భారత్-పాక్

# డీజీఎంవోల చర్చలు

- భారత్-పాకిస్థాన్ నాయకులు, సైనిక ఉన్నతాధికారుల మధ్య ప్రత్యక్ష సంభాషణల వ్యవస్థ
- 1971 యుద్ధం తర్వాత ఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య హాట్‌లైన్ ఏర్పాటు
- ఉద్రిక్తతలు తగ్గించడం, అపార్థాలు నివారించడం ప్రధాన లక్ష్యం
- భారత్ తరపున డీజీఎంఓ స్థాయి అధికారులు వినియోగం
- సురక్షిత మార్గాల ద్వారా నిరంతర పర్యవేక్షణలో సంభాషణలు



మన గళం, న్యూఢిల్లీ : రెండు దేశాల మధ్య దౌత్య, సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు లేదా సరిహద్దుల్లో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు, ఇరు దేశాల నాయకులు లేదా సైనిక ఉన్నతాధికారులు నేరుగా మాట్లాడుకునేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ అందుబాటులో ఉంది. దీనినే 'హాట్‌లైన్'గా వ్యవహరిస్తారు. ముఖ్యంగా ఢిల్లీ-ఇస్లామాబాద్ (భారత్-పాకిస్థాన్) మధ్య ఉన్న హాట్‌లైన్, ఇరు దేశాల మధ్య అత్యవసర సమయాల్లో ప్రత్యక్ష సంభాషణలకు వీలు కల్పిస్తుంది. ఇవాళ ఇరు దేశాల డీజీఎంఓలు ఈ హాట్‌లైన్ ద్వారానే చర్చలు జరిపారు.

అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం, 1971లో భారత్-పాక్ యుద్ధం ముగిసిన తర్వాత ఈ హాట్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ మార్గం ద్వారా ఢిల్లీలోని సెక్రటేరియట్ భవనం ద్వారా ఇస్లామాబాద్‌లోని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) అనుసంధానమై ఉంటుంది. అయితే, ఇరు దేశాల అగ్ర నాయకత్వం కంటే ఎక్కువగా సైనిక ఉన్నతాధికారులు, ప్రత్యేకించి డీజీఎంఓలు దీనిని ఉపయోగించే సందర్భాలు ఉన్నాయి, అయినప్పటికీ దీని వినియోగం చాలా అరుదుగా జరుగుతుందని తెలుస్తోంది.

– సైనిక హాట్‌లైన్‌ల ప్రాముఖ్యత

సాధారణంగా, రెండు దేశాల సైనిక దళాలు లేదా రక్షణ శాఖల మధ్య సురక్షితమైన, ప్రత్యక్ష సంభాషణల కోసం సైనిక 2లో..

## మార్కెట్లకు భారీ లాభాలు



### కాల్పుల విరమణ ఒప్పందం ఎఫెక్ట్

మన గళం, న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య వారాంతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం దేశీయ స్టాక్ మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభం నుంచే సూచీలు భారీ లాభాలతో దూసుకెళ్లాయి. మదుపరుల సెంటిమెంట్ బలపడటంతో దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల పండుగ వాతావరణం నెలకొంది. 2లో..



### తిరిగి తెరుచుకున్న

## 32 విమానాశ్రయాలు

### ప్రయాణికులు, సంస్థలకు ఊరట

మన గళం, న్యూఢిల్లీ : భారత్– పాకిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని రోజులుగా మూసివేసిన 32 విమానాశ్రయాలను నేడు తిరిగి తెరిచినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు విమానయాన కార్యకలాపాలను 2లో..

## నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి




మన గళం, విజయవాడ: నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో పవన్ సమావేశమయ్యారు. వారిని ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు.

– ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి..

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ 2లో..

### కోహ్లీ రిటైర్మెంట్...

## అనుష్క శర్మ ఎమోషనల్ పోస్ట్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎవరూ ఊహించని విధంగా రన్ మెషీన్ ఇలా లాంగ్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికి ఒక విధంగా క్రికెట్ లవర్స్‌కు షాకిచ్చాడు. దీంతో అతని రిటైర్మెంట్‌పై మాజీ, వర్తమాన క్రికెటర్లతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. తాజాగా కోహ్లీ అర్ధాంగి, నటి అనుష్క శర్మ ఇన్‌స్టా వేదికగా స్పందించారు. భర్త టెస్టుల నుంచి వైదొలగడంపై ఆమె ఎమోషనల్ పోస్టు పెట్టారు. “అందరూ నీ రికార్డులు, మైలురాళ్ల గురించి మాట్లాడుకుంటారు. కానీ నువ్వు ఎప్పుడూ ఎవరికీ చూపించని కన్నీళ్లు, ఎవరూ చూడని పోరాటాలు, ఈ ఫార్మాట్‌పై నువ్వు చూపిన అచంచలమైన ప్రేమ నాకు గుర్తుండిపోతాయి. ప్రతి టెస్ట్ సిరీస్ తర్వాత నువ్వు కొంచెం వివేకవంతుడిగా, కొంచెం వినయంగా తిరిగి వచ్చావు. ఈ ఫార్మాట్‌లో నువ్వు అభివృద్ధి చెందడాన్ని చూడటం చాలా ప్రత్యేకం. ఏదో ఒకరోజు నువ్వు వైట్ డ్రెస్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతావని ఊహించా. కానీ నువ్వు ఎల్లప్పుడూ నీ హృదయాన్ని అనుసరించావు. అందుకే నా ప్రేమను చెప్పాలనుకుంటున్నాను. నువ్వు అద్భుతమైన వీడ్కోలును పొందావు” అని అనుష్క శర్మ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు.

## 22 గోదాములు దగ్ధం



మన గళం, న్యూఢిల్లీ : ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో 22 గోదాములు కాలిపోయిన ఘటన మహారాష్ట్రలోని థానే జిల్లాలో చోటుచేసుకుంది. జాతీయ మీడియాల కథనాల ప్రకారం. సోమవారం ఉదయం భివండీలో ఉన్న రిచ్ ల్యాండ్ కాంపౌండ్ వద్ద 2లో..

### టెన్త్ సప్లిమెంటరీ

## పరీక్షల హాల్‌టికెట్లు విడుదల



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల హాల్ టికెట్లు విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ హాల్ టికెట్లను వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకో వచ్చని విద్యార్థులకు ప్రభుత్వం సూచించింది. విద్యార్థులు.. తమ వివరాలను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ 2లో..

## భారత్‌కు బలోచ్ లిబరేషన్ ఆర్మీ కీలక సూచన

మొదటిపేజీ తరువాయి అయితే, ఈ ప్రశాంతత తాత్కాలికమేనని, పాకిస్థాన్ ను నమ్మొద్దని బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పరోక్షంగా భారత్ కు సూచించింది. పాక్ ఊసరవెల్లిలాంటిదని, దాని మాటలను నమ్మవద్దని పేర్కొంది. భారత సైన్యం ధాటికి తట్టుకోలేక, సైనిక ఘర్షణను ఆపేందుకు పాకిస్థాన్ తాత్కాలిక యుద్ధ వ్యూహంగా ఈ శాంతి, సోదరభావం ప్రవచనాలు చెబుతోందని మండిపడింది. కాల్పుల విరమణ ఒక మోసమని, తాత్కాలికమేనని బీఎల్ఏ పేర్కొంది. తనపై వస్తున్న ఆరోపణలపైనా బీఎల్ఏ స్పందించింది. విదేశీ మద్దతున్న పార్టీ అంటూ వస్తోన్న విమర్శలను తోసిపుచ్చింది. "ప్రస్తుత బలూచిస్థాన్ ప్రాంతానికి సంబంధించి సైనిక, రాజకీయ, వ్యూహాత్మక నిర్మాణంలో మాకు సరైన స్థానం ఉంది. భవిష్యత్తులోనూ ఉంటుంది. మేమేమీ కీలుబొమ్మలం కాదు, ఏం జరిగినా మౌనంగా చూస్తూ ఉండిపోము. బలూచిస్థాన్ లో మా పాత్ర ఏమిటనే దానిపై మాకు పూర్తి స్పష్టత ఉంది" అని వెల్లడించింది. పాకిస్థాన్ భూభాగంలోని బలూచిస్థాన్ లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ ఎడారి వాతావరణం కారణంగా అది అత్యంత వెనుకబడి ఉంది. పాక్ ఖజానాకు గణనీయమైన ఆదాయం ఇక్కడి నుంచే వస్తున్నప్పటికీ బలూచిస్థాన్ అభివృద్ధి విషయంలో పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో వేర్పాటువాదం పురుడు పోసుకుంది. ప్రత్యేక బలూచిస్థాన్ కోసం స్థానికులు దశాబ్దాలుగా సాయుధ పోరాటం చేస్తున్నారు.

## మార్కెట్లకు భారీ లాభాలు

మొదటిపేజీ తరువాయి
సోమవారం ఉదయం 10:30 గంటల సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 2254.45 పాయింట్లు పెరిగి 81,708.92 వద్దకు చేరింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 694.65 పాయింట్ల లాభంతో 24,702.65 వద్ద ట్రేడ్ అయింది. ఈ భారీ ర్యాలీతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) దాదాపు 12 లక్షల కోట్ల రూపాయలు పెరిగింది. నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర కాల్పుల అనంతరం కుదిరిన ఈ తాత్కాలిక ఒప్పందం పాకిస్థాన్ ప్రధాన స్టాక్ సూచీపై కూడా సానుకూల ప్రభావం చూపింది. అక్కడి మార్కెట్ సోమవారం ప్రారంభంలోనే 9 శాతానికి పైగా లాభపడింది. దేశీయ మార్కెట్లలోని బ్రాడర్ సూచీలు సైతం ఇదే సానుకూల ధోరణిని కనబరిచాయి. ముఖ్యంగా అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి కీలక షేర్లు దాదాపు 4 శాతం లాభాలతో ట్రేడింగ్‌లో ముందున్నాయి. వెల్త్‌మిల్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీ స్ట్రాటజీ డైరెక్టర్ క్రాంతి బాతిని ఈ ప్రస్తుత ర్యాలీకి పలు సానుకూల పరిణామాలు దోహదపడ్డాయని తెలిపారు. "భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడం అనే అత్యంత సానుకూల వార్త భారత మార్కెట్లకు ఊతమిచ్చింది" అని ఆయన అన్నారు. "అంతర్జాతీయ మార్కెట్ల నుంచి కూడా సానుకూల సంకేతాలు వస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు బాగా పురోగమిస్తున్నాయి. దీంతో భారత మార్కెట్లు బలంగా పుంజుకున్నాయి" అని బాతిని వివరించారు. మార్కెట్‌లో అస్థిరత కూడా గణనీయంగా తగ్గిందని, విక్స్ సూచీ ప్రస్తుతం నియంత్రణలో ఉంటూ 20 కంటే తక్కువగా ట్రేడ్ అవుతోందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు కూడా ఎలాంటి ప్రతికూలతను ఇవ్వకపోవడం మార్కెట్ జోరును కొనసాగించడానికి సహాయపడిందని ఆయన తెలిపారు. "ఈ సూచికలన్నీ భారత మార్కెట్లకు సానుకూల ఊపునిచ్చాయి, లాభాలు నిలకడగా కొనసాగుతున్నాయి" అని బాతిని పేర్కొన్నారు.

## తిరిగి తెరుచుకున్న 32 విమానాశ్రయాలు


మొదటిపేజీ తరువాయి
పునరుద్ధరిస్తూ సంబంధిత అధికారులు నోటీస్ టు ఎయిర్‌మెన్ (నోటమ్) జారీ చేశారు. కొన్ని రోజుల పాటు నిలిచిపోయిన విమాన సేవలు ఈ నిర్ణయంతో తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా ఈ విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసిన విషయం విదితమే. ముఖ్యంగా పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న అమృత్‌సర్ వంటి విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా కనపడింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) సూచనలు కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించి ఉండవచ్చని తెలుస్తోంది. విమానాశ్రయాల పునఃప్రారంభంతో ప్రయాణికులు, విమానయాన సంస్థలు ఊపిరి పీల్చుకున్నాయి. నిలిచిపోయిన సర్వీసులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతుండటంతో ప్రయాణాలకు ఊరట లభించింది. నోటామ్ జారీ చేయడం ద్వారా విమానాల రాకపోకలకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని పైలట్లకు, ఇతర సిబ్బందికి అధికారికంగా తెలియజేశారు. దీనితో విమానయాన కార్యకలాపాలు సురక్షితంగా, సజావుగా సాగేందుకు మార్గం సుగమమైంది. దేశ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించి, సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే విమానాశ్రయాలను తిరిగి తెరిచేందుకు అనుమతించినట్లు సమాచారం. ప్రస్తుతానికి, ఈ 32 విమానాశ్రయాల నుంచి పౌర విమాన సేవలు యథావిధిగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# 22 గోదాములు దగ్ధం?

మొదటిపేజీ తరువాయి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఇవి కాస్తా చుట్టు పక్కల ఉన్న గోదాములలోకి వ్యాపించాయి. దీంతో అక్కడున్న సుమారు 22 గోదాములు ఈ మంటల్లో కాలిపోయినట్లు తెలుస్తోంది. మంటలు భారీగా ఎగిసి పడి పెద్దమొత్తంలో పొగలు వెలువడడంతో ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలను ప్రారంభించారు. సుమారు నాలుగు నుంచి ఐదు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది మంటలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆ గోదాములలో రసాయణాలు వంటివి ఉండటం వల్ల మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి. దీంతో మంటలను అదుపు చేయడం అగ్నిమాపక సిబ్బందికి సవాల్‌గా మారింది. ఘటనా స్థలం నుంచి భారీగా వెలువడుతున్న పొగ పరిసర ప్రాంతాలను కమ్మేసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం భయానక వాతావరణం నెలకొంది. అయితే అక్కడ తగలబడిన గోదాములలో పెద్ద మొత్తంలో రసాయనాలు, ప్రింటింగ్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆరోగ్య సంబంధిత ప్రోటీన్ ఫుడ్ పౌడర్లు, సౌందర్య సాధనాలు, బట్టలు, బూట్లు, మండప అలంకరణ వస్తువులు, ఫర్నిచర్ వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో భారీ మొత్తంలో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుండగా.. ప్రాణ నష్టం ఏదైనా జరిగిందా అనే దానిపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాలేదు.

# కరెంట్ ఛార్జీల పెంపుపై కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి బిల్లులు భయపెడుతున్నాయని, మరోసారి ధరలు పెంచితే ఎలాగంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. ఈ మేరకు ఆయన కరెంట్ ఛార్జీల పెంపుపై కీలక ప్రకటన చేశారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీలు పెంచమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఛార్జీలను పెంచే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదన్నారు. కావాలనే కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలని మంత్రి మండిపడ్డారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాలో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశామన్నారు. పీక్ అవర్స్‌లోనూ రూ. 4.60లకు విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం కుదిరిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.



ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి కోరారు.

# వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి

మొదటిపేజీ తరువాయి కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇవ్వామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి

మొదటిపేజీ తరువాయి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి చేసుకోవాలని తెలిపింది. అలాగే మన మిత్ర యాప్ ద్వారా వాట్సాప్‌లో సైతం ఈ హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించింది. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ విద్యార్థులు ఎవరైనా వీటి ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది. పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.



# ముగిసిన భారత్-పాక్ డీజీఎంవోల చర్చలు..

మొదటిపేజీ తరువాయి హాట్‌లైన్‌లను ఏర్పాటు చేస్తారు. సరిహద్దు ప్రాంతాలు, గగనతలం వంటి సున్నితమైన ప్రదేశాలలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, ప్రతిష్టంభనలను నివారించడానికి, అపార్థాలను తొలగించడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగినప్పుడు, పొరపాటున పౌరులు లేదా సైనికులు సరిహద్దు దాటినప్పుడు, అనుకోని సైనిక కదలికలు చోటుచేసుకున్నప్పుడు తక్షణమే సంప్రదించుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఈ హాట్‌లైన్ ద్వారా జరిగే సంభాషణలలో సాధారణంగా సీనియర్ సైనిక అధికారులు పాల్గొంటారు. భారత్ విషయానికొస్తే, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారి ఈ బాధ్యతలను నిర్వహిస్తారు. ఈ సంభాషణలు అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ల ద్వారా జరుగుతాయి మరియు వీటిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. కాల్పుల విరమణ ఉల్లంఘనలను పరిష్కరించడం, ఉద్రిక్తతలను తగ్గించడం, ఇరుపక్షాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు చేపట్టడం, పౌరులకు సంబంధించిన విషయాల్లో సమన్వయం




చేసుకోవడం వంటివి హాట్‌లైన్ సంభాషణల ముఖ్య ఉద్దేశ్యాలుగా ఉన్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపే వరకు పోరాటం ఆగదు



మనగళం, కర్నూలు :రాష్ట్రవ్యాప్తంగా ఆదానితో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దుచేసి స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపే వరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ నాయకులు తెలిపారు. ఈరోజు 32వ వార్డు సుందరయ్య నగర్ గంగావతి నగర్ లలో స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ వేసిన స్టిక్కర్లను ఇంటింటికి తిరిగి అతికించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుదాకరప్ప ఏరియా కార్యదర్శి ఇ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టమని ఇప్పటి ముఖ్యమంత్రి, నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చిన సంగతిని వారు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రారంభించడం ఏమిటని వారు ప్రశ్నించారు. దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని మాకు ఈ స్మార్ట్ మీటర్ వద్దని ప్రజలు వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మళ్ళీ స్మార్ట్ మీటర్లు బిగిస్తే చార్జీలు పెరిగి మరింత భారం ప్రజలపై వేయడానికి ప్రభుత్వం సిద్ధపడిందని వారు తెలిపారు. ఇప్పటికే దుకాణ సముదాయాలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు బిగించడం ద్వారా నెలకు 3 వేలు వచ్చే కరెంటు బిల్లు 30 వేల దాకా వస్తుందని వారు తెలిపారు ప్రజలు ఈ భారాలను మోయడానికి సిద్ధంగా లేరని వారు తెలిపారు. వెంటనే స్మార్ట్ మీటర్ల బిగింపును మానుకోకపోతే ప్రజా ఉద్యమాలను చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కె సురేష్ ఎం దావీద్ బీసన్న బి నాగప్ప లక్ష్మీదేవి బి శిరోమణి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

# ఈనెల 14,15,16 తేదీల్లో సువార్త మహాసభలు



మనగళం, కర్నూలు :ఏసుక్రీస్తు ప్రత్యక్షత సువార్త సభలు బీ. తాండ్రాపాడు ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్నామని చర్చ్ ఫాదర్ రెవరెండ్ డీ.టీ. క్రిష్టఫర్ తెలిపారు. తాండ్రాపాడు చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి సువార్త సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సమావేశం నిర్వహించే స్థలం వద్దకు పాస్టర్ క్రిష్టఫర్, రవికుమార్ వెళ్లి పరిశీలించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సువార్త సభలకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పరిశుద్దులు కావాలని వారు కోరారు. నేడు మదర్స్ డే ను పురస్కరించుకుని మహిళలను సన్మానించారు. ఈకార్యక్రమంలో రెవరెండ్ డీ.టీ. క్రిష్టఫర్, పాస్టర్. రవికుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



మనగళం, కర్నూలు :ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా నిర్దేశిత గడువులోగా వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 10 వచ్చాయి. ఒక్కొక అర్జీదారుడి నుండి సమస్యను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధింత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన అర్జీల్లో కొన్ని

1. ఎల్బీజి నగర్ నందు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువ పనులను పూర్తి చేయాలని రహంతుల్లా, అబ్దుల్ సలాం, తదితరులు కోరారు.
2. మద్దూర్ నగర్ మున్సిపల్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 18 నందు డ్రైనేజీ కాలువ లేదని, షాపు ఆనుకుని ఉన్న బంకులను తొలగించాలని షాపు లీజుదారురాలు జి.హనుమంతమ్మ ఫిర్యాదు చేశారు.
3. వీకర్ సెక్షన్ కాలనీ తన నివాసాల వద్ద సిసి డ్రైనేజీ కాలువ లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు షేక్.ఫారుఖ్ విన్నవించారు.
4. టిడ్కో గృహం కొరకు తన దరఖాస్తు ఉపసంహరించుకున్నందున తాను చెల్లించిన డిడి నగదును తిరిగి వెనక్కి ఇవ్వాలని పి.మద్దయ్య కోం

# మాజీ మంత్రి విడదల రజినిపై పోలీసుల తీరు సరికాదు



మనగళం, కర్నూలు :మాజీ మంత్రి విడదల రజినిపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరైనది కాదని వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా జోనల్ ప్రెసిడెంట్ గాజుల శ్వేతా రెడ్డి, స్టేట్ మహిళా కార్యదర్శి నాగవేణి రెడ్డి, కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ గారు, స్టేట్ మహిళా నాయకురాలు భారతి, టౌన్ అధ్యక్షురాలు మంగమ్మ, 4వార్డు కార్పొరేటర్ ఫారిన్ ఖండించారు.

సోమవారం వారు మాట్లాడుతూ

మాజీమంత్రి విడదల రజని పట్ల చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బానాయుడు వ్యవహరించిన తీరును రాష్ట్రం, దేశం మొత్తం చూసిందన్నారు. ఓ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి విడదల రజిని పై పోలీసులు దౌర్జన్యంకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో మహిళల పట్ల పోలీసులు అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలను అడ్డుకునే పని మానేసి,అధికార పార్టీకి కొమ్ముకాసే పనిలో కొందరు పోలీసు అధికారులున్నారన్నారు. తమ పార్టీ నాయకురాలు విడదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుని వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వైస్సార్సీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేసి తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అరెస్టుకి గల కారణాలను అడగడం కూడా నేరమా అని ప్రశ్నించారు. పోలీసులను ప్రశ్నిస్తే మహిళ అని కూడా చూడకుండా దాడి చేస్తారా అని ప్రశ్నించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే రౌడీల్లా వ్యవహరించడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ స్థాయిలో దిగజారిపోయాయనే దానికి ఈ ఘటనే ఉదాహరణ. సీఐ సుబ్బారాయుడుని వైయస్సార్సీపీ నాయకుల మీద ఈ విధంగా కక్షసాధింపులకు పాల్పడేందుకే టీడీపీ ఎమ్మెల్యే నియమించుకున్నారు. మాజీ మంత్రి విడుదల రజిని పట్ల చిలుకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు సభ్యతా, సంస్కారాలను మరిచిపోయి కీచకుడిలా వ్యవహరించారన్నారు.

తప్పులను సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారికి రెడ్ బుక్ రాజ్యాంగంలో రక్షణ లేకుండా పోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు గాలికి ఎగిరిపోయాయని, చంద్రబాబు మోసం చేస్తున్న తీరును సామాజిక మాధ్యమాల ద్వారా నిలదీస్తున్న వారిని వ్యక్తిగతంగా హింసించేందుకు తెగబడ్డారని తీవ్రంగా మండి పడ్డారు.

# ప్రభుత్వ అనుమతులు లేని కలర్స్, అనూస్, మిస్తీ స్కిన్ సెంటర్లను సీజ్ చేయాలి

**- ఏఐవైఎఫ్**



మనగళం, కర్నూలు : నగరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా లేజర్ ట్రీట్మెంట్ నిర్వహిస్తూ లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న కలర్స్, అనూస్, మిస్తీ లాంటి హెయిర్ అండ్ స్కిన్ సెంటర్లను సీజ్ చేసి వాటి నిర్వాహకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నవ్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలర్స్, అనూస్, మేస్తి, హెయిర్ అండ్ స్కిన్ క్లినిక్ల పేరుతో రంగురంగుల ప్రకటనలతో సామాన్య మధ్యతరగతి ప్రజలను ఆకర్షిస్తూ మీ ముఖాన్ని అందంగా తయారు చేస్తాం ఆకర్షణీయమైన ఒత్తయిన జుట్టు కావాలనుకునేవారు వెంటనే మా సంస్థలో సంప్రదించండి అంటూ ప్రకటనలు ఇస్తూ ఏదైనా చిన్న చర్మ సమస్య పైన ఈ సంస్థలను సంప్రదించే సామాన్య ప్రజలను అనేక మాయమాటలు చెప్పి వారిలో భయాలను రేకెత్తించి దీనికి చికిత్స తప్పనిసరిగా తీసుకోవాలని అనేక మాయమాటలు చెప్పి వారు చెప్పిన అమౌంట్ కి వారు కట్టలేని పక్షంలో తామే లోన్లు ఇప్పిస్తాం అని వారిని ఒప్పించి సామాన్య ప్రజలను అప్పుల ఊబి లోకి నెట్టి వేస్తున్నారని, ఈ ఎమ్ ఐ లో వారు చికిత్స తీసుకుంటున్నప్పుడు సైడ్ ఎఫెక్ట్స్ వల్ల వారు మాకు వైద్యం వద్దని ఈ ఎమ్ ఐ లు కట్టలేమని చెప్పినప్పటికీ మీరు ఒప్పందం కుదుర్చుకున్నారని మీరు ట్రీట్మెంట్ తీసుకోకపోయినప్పటికీ ఈ ఎమ్ ఐ చెల్లించాల్సిందే అంటూ నెల నెల కష్టమర్ల అకౌంట్ నుండి డబ్బులు కట్ చేస్తున్నారని ఇలాంటి సంఘటనలు అనేకం కర్నూల్ నగరంలో ఉన్నాయన్నారు. కావున ఇలాంటి సంస్థలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా స్కిన్ కు సంబంధించిన లేజర్ చికిత్స చేయాలంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి అనుమతులు పొందాలని నిబంధనలో ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వైద్య పరీక్షలు చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వీటిని పట్టించుకోకపోవడం ఇలాంటి సంస్థలు చెలరేగిపోతున్నాయని కావున ఇలాంటి వాటిని వెంటనే సీట్ చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పాటు ప్రజల డబ్బుల వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం





మనగళం, నంద్యాల బీజిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలి.

నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పొల్యూష‌న్ అధికారిపై చర్యలు చేపట్టకపోతే ఆందోళన తప్పదు




మనగళం,నంద్యాల : జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఎ.ఎం.పి.ఎల్. ఫ్యాక్టరీల యాజమాన్యంతో కుమ్మక్కై 400 మంది రైతులు కడుపు కొడుతున్న పొల్యూషన్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి పై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ లు తెలిపారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొలిమిగుండ్ల వద్ద ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలు. ఏ ఎం పి ఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల నుండి వస్తున్న కాలుష్యం ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉన్న వందలాది మంది రైతులు పొలాలలో అనేక రకాల పండ్ల తోటలు వేసుకుని జీవిస్తున్నారని సిమెంట్ ఫ్యాక్టరీలో వస్తున్న పొల్యూషన్ వల్ల పంట దిగుబడి రాక కోట్ల రూపాయలు రైతుల నష్టపోతున్నారని ఆవేదనగా తెలిపారు. జిల్లా పొల్యూషన్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డికి స్థానిక రైతులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫ్యాక్టరీ యజమాన్యంతో కుమ్మక్కయి లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని అన్నదాత వైపు మాట్లాడకుండా ఫ్యాక్టరీల యాజమాన్యం వైపు మొకాలు వడ్డడం దుర్మార్గమని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోయినా గాని ఈఈ దుర్మార్గమైన చర్యల వల్ల ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడం బాధాకరమని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు కొలిమిగుండ్ల మండలంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించవలసి వస్తుందని పై నాయకులు తెలిపారు.

## నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం



మనగళం, అమరావతి :నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి నంద్యాల జిల్లా లోని మున్సిపాలిటీలలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు.

మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన నందికొట్కూరు మున్సిపాలిటీలో నిధుల కొరతతో అభివృద్ధి కుంటుపడిందని మంత్రి నారాయణ దృష్టికి మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తెచ్చారు. ఇటీవల జరిగిన రాజకీయ మార్పుల గురించి కూడా మంత్రికి వివరించారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిల సహకారంతో నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతామని చైర్మన్ సుధాకర్ రెడ్డి చెప్పడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు, సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి నారాయణ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి హామీ ఇచ్చారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్




మనగళం నంద్యాల : పట్టణంలో బీసీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశం లభిస్తుందని ఆడవారికి ఇది ఎంతో ఆర్థికంగా ఆసరాగా ఉంటుందన్నారు. బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న మహిళలు వారి పేర్లను నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ నేర్చుకోవాలని తెలిపారు 90 రోజులు ఈ కార్యక్రమం ఉంటుందని . ఎవరికైతే ఈ కార్యక్రమంలో 80 శాతం హాజరు ఉంటుందో వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కావున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ , కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల సూపర్వైజర్ బాల హుస్సేన్ , మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం అసదుల్లా ,11వ వార్డు టిడిపి ఇన్చార్జి కట్టెల అఫ్జల్ బాషా , మా భాష ,కరిముల్లా , ఫారత్ , గుర్రప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు పేరుతో విద్యుత్ కార్మికులను తొలగించడము అన్యాయం




మనగళం, కర్నూలు : సిపిఎం పార్టీ తరఫున 6 వార్డు మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు కరెంట్ చార్జీలు తగ్గించాలని ఇంటింటి తిరిగి స్టిక్కర్లు కనిపించడం జరిగింది సచివాలయం ముందు నిరసన ,తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి షేక్ అహ్మద్ చాంద్ బాషా సెక్రటేరియట్ సభ్యులు అబ్దుల్ దేశాయ్ వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన సే కి ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం బిజెపి ఆదాని అంబానీ వాళ్ల ప్రయోజనాల కోసం గత వైయస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదాని దగ్గర 17,500 కోట్లు రూపాయల లంచం తీసుకుని సే కి ఒప్పందాన్ని తీసుకురావడం జరిగింది గతంలో టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు వైయస్సార్ ప్రభుత్వం కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచుతున్నారు మేము ఎన్నికల అధికారం వస్తే కరెంట్ చార్జీలు గాని సర్దుబాటు చార్జీలు గాని సర్చార్జిల్ గాని ప్రజల మీద భారం మోపకుండా తగ్గిస్తాము అన్నారు అందులో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంలో రైతులకు షాపులకు నివాస ప్రాంతాలకు స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చినచో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాము అదేవిధంగా స్మార్ట్ మీటర్ తీసుకుని రోడ్లమీద పగలగొడతాము అన్నారు టిడిపి కూటమి అధికారం వచ్చిన తర్వాత రైతులకు షాపులకు నివాస ప్రాంతాల్లో నివసించే ప్రజలకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ప్రభుత్వం సర్వ సిద్ధం చేసి చాలా చోట్ల స్మార్ట్ మీటర్లు పెట్టడం జరిగింది ఇప్పటికే పెట్టిన చోట చాలా చోట్ల కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా అని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు నివాస ప్రాంతాలు కూడా స్మార్ట్ మీటర్లు పెట్టినచో ప్రజల రోడ్ల మీద వచ్చి నిరసన తెలియజేశారు ప్రజలే రీఛార్జ్ ఫోన్ ద్వారా చేసుకోవాలి అప్పుడు కార్మికులకు ఉపాధి కోల్పోతారు.అదేవిధంగా స్మార్ట్ మీటర్ పేరు మీద రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఒక లక్ష మంది కార్మికులను ఉపాధి లేకున్నట్లు చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం తల ఊపి ఒప్పందాలు అమలు చేస్తే ఉద్యోగ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు కరెంట్ ఛార్జింగ్ వ్యతిరేకంగా ఉద్యోగ కార్మికులు మే 20 తేది దేశవ్యాప్త సమ్మెను పాల్గొని పిలుపు ఇచ్చినారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ సమీర్ మూస తదితరులు పాల్గొన్నారు.

## భారీగా జరిమానా విధించిన ఆర్టీవో క్రాంతికుమార్



మన గళం డోను పట్టణంలోని 44వ జాతీయరహదారిపై ఆర్టీవో క్రాంతి కుమార్ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోడ్డు టాక్స్ చెల్లించకుండా హైదరాబాదు నుండి మైసూరు వెళ్తున్న చతిస్గఢ్ రాష్ట్రానికి చెందిన మినీ వ్యాన్ కు 61,410 రూపాయలు అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన గూడ్స్ వెహికల్ కు 11,900 రూపాయలు వీటితోపాటు కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు సంబంధించిన ఆరు ఓవర్ లోడ్ తో పట్టుబడిన లారీలకు 3,24,000 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఆర్టీవో క్రాంతి కుమార్ తెలిపారు. అన్ని వాహనాలకు కలిపి సుమారు3,97,310 జరిమానా విధించడం జరిగినది ఈ తనిఖీలలో ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక


# సంపాదకీయం

తొలి వార్తా హరుడు...

నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారియై, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక "ఆదర్శ పాత్రికేయుడు". మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిధి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిధినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను "కలహ భోజనుడు" గా "కలహ ప్రియుడు" గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. "యదార్ధవాది లోక విరోధి". ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రధమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది.మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింప గలుగుతున్నానని చెప్పాడు. పూర్వ కల్పంలో నారదుడు వేదవిదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్ధానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది – ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్షదుడవై నన్ను పొంద గలవు. – నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు. అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునులతోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు. మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి.. వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచగల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్ధ కామ మోక్షముల యధార్ధ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్యయోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోకహితకారి. వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్ధం, ఉత్తరార్ధం అని రెండు భాగాలు ఉన్నాయి. పుర్వార్ధం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్ధంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్పబడింది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.

# మే 31 న జరిగే ఛలో సిద్దేశ్వరం ప్రజాబహిరంగసభను విజయవంతం చేయండి.

**– ప్రజలకు పిలుపునిచ్చిన రాయలసీమ సాగునీటి సాధన సమితి**



మనగళం, నంద్యాల :పాలకుల వివక్ష రాయలసీమ సమాజానికి పెనుశాపంగా మారిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఆరోపించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా మే 31 న సంగమేశ్వరం లో జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై నంద్యాల పట్టణం ఛాంద్ బాడా, బాలాజీ కాంప్లెక్స్, మండలం లోని చాబోలు, మునగాల, అయ్యలూరు, పెద్దకొట్టాల, పోలూరు, పాండురంగాపురం గ్రామాలలో సమితి నాయకులు విస్తృతంగా పర్యటిస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా సమితి నాయకులు భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, చంద్రశేఖర్ రెడ్డిలి మాట్లాడుతూ

రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక ఉన్న ప్రాజెక్టులు వీటి కింద వున్న పంటకాలువల మరమ్మత్తులకు 1500 కోట్లు ఖర్చుపెడితే వచ్చే ఖరీఫ్ సీజన్ కు పదిలక్షల ఎకరాలకు నీరందించవచ్చనీ, తద్వారా ప్రతి సంవత్సరం వ్యవసాయ ఉత్పాదనలతో పదివేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సృష్టించవచ్చనీ రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక రూపాలుగా ప్రభుత్వానికి నివేదించినా పాలకులలో చలనం రావడం లేదని విమర్శించారు. సాగునీటి హక్కులను పూర్తిగా వినియోగించుకోవడానికై రిజర్వాయర్ల నిర్మాణాలను చేపట్టాలని ప్రభుత్వం ముందు వుంచితే నిధులు లేవంటూనే అమరావతి కేంద్రంగా వేలాది కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నారనీ రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరిని ప్రజలకు వివరించారు.

పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్ళన్నీ రాయలసీమకే అన్న పాలకులు ఆ హామీని నిలబెట్టుకుపోగా ఇప్పుడు గోదావరి బనకచర్ల తో రాయలసీమకు గేమ్ ఛేంజర్ అంటూ మరోసారి రాయలసీమ సమాజాన్ని మోసపుచ్చేందుకు చూస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నదీ జలాల పంపిణీలో అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలని రాయలసీమ సమాజం ముక్తకంఠంతో ఎలుగెత్తుతుంటే అదేమీ చెవికెక్కనట్లుగా కృష్ణా రివర్ బోర్డ్ ని విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం రాయలసీమ సమాజాన్ని అపహాస్యం చేయడమేనని ఘాటుగా విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు నిర్మించడం వలన 60 టీఎంసీల నీరు నిల్వ వుండి గొంతెండిపోతున్న రాయలసీమ ప్రాంతానికి త్రాగునీరు ఇవ్వడమే గాక లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చని రాయలసీమ ప్రజల ఆకాంక్ష ఐన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వలన రాయలసీమ ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను సమితి నాయకులు ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు.

మే 31 న సంగమేశ్వరంలో జరిగే ఛలో సిద్దేశ్వరం ప్రజా బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలకు సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా బహిరంగ సభకు సంబంధించి కరపత్రంతో పాటు డిమాండ్లతో కూడిన స్టిక్కర్ ని గడప గడపకు పంపిణీ చేసారు.

# మల్లమ్మ జయంతి






మనగళం శ్రీశైలం : శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన హేమారెడ్డి మల్లమ్మ వారి జయంత్యోత్సవం వైశాఖపౌర్ణమిని పురస్కరించుకుని గోశాల సమీపంలో గల మల్లమ్మ (మల్లమ్మకన్నీరు) మందిరంలో ఈ రోజు (12.05.2025) సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లమ్మవారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ విశేషకార్యక్రమంలో భాగంగా ముందుగా జయంత్యోత్సవ సంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం స్తోత్ర పారాయణలతో మల్లమ్మవారికి అభిషేకం, అర్చన జరిపించబడ్డాయి. చివరగా మల్లమ్మను స్తుతిస్తూ పలు భక్తిగీతాలు ఆలాపించబడ్డాయి. కాగా శ్రీశైల మల్లికార్జున స్వామివారి పరమ భక్తులలో హేమారెడ్డి మల్లమ్మ ఒకరు. మల్లమ్మ తల్లిదండ్రులకు సంతానం లేని కారణంగా సంతానం కోసమై వారు మల్లికార్జునస్వామి వారిని సేవిస్తారు. ఒకనాడు మల్లికార్జునస్వామి కలలో కనిపించి వారికి కుమార్తె కలుగుతుందని, ఆమె వలన వారి వంశం చరితార్థం అవుతుందని తెలియచెబుతాడు. మల్లికార్జునస్వామిఅనుగ్రహముతో మల్లమ్మ జన్మించింది. మల్లమ్మకు బాల్యం నుండే మల్లికార్జునస్వామివారిపై భక్తి అలవడింది. యుక్త వయస్సు రాగానే మల్లమ్మకు తల్లిదండ్రులు వివాహం జరిపిస్తారు. మల్లమ్మ అత్తవారింట అడుగు పెట్టిన వేళావిశేషంతో వారి ఆస్తిపాస్తులు ఎంతగానో పెరుగుతాయి. మల్లమ్మ సహృదయం కారణంగా అందరు కూడా మల్లమ్మను గురించి గొప్పగా చెప్పుకుంటారు. దాంతో మల్లమ్మ తోటికోడలు మరియు ఆమె అత్తగారు మల్లమ్మను ఎన్నో కష్టాలు కలిగిస్తారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు మల్లికార్జున స్వామివారు ఆమె కష్టాలను పరిహరిపంజేస్తుంటాడు. చివరకు చెప్పుడు మాటలు విని మల్లమ్మ భర్త ఆమె శీలాన్ని శకించి, మల్లమ్మ మెడను నరకబోతాడు. అప్పుడు మల్లికార్జునస్వామి వారి మహిమతో వెంటనే అతని చేతిలోని కత్తి రెండు ముక్కలవుతుంది. దాంతో వాస్తవాన్ని తెలుసుకున్న భర్త మరియు కుటుంబ సభ్యులు మల్లమ్మను మన్నించమని వేడుకుంటారు. అయినప్పటికి లౌకిక జీవితంపై విరక్తి కలిగిన మల్లమ్మ వైరాగ్యంతో కుటుంబాన్నంతా వదిలివేసి శ్రీశైలక్షేత్రానికి విచ్చేసి స్వామివారిని సేవిస్తూ, క్షేత్రానికి విచ్చేసే భక్తులకు శివతత్వాన్ని బోధిస్తూ చివరకు శివసాయుజ్యం పొందిందని చెప్పబడుతోంది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో కార్యనిర్వహణాధికారి శ్రీయం, శ్రీనివాసరావు, అర్చకస్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ఏ సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 20 తారీఖున దేశవ్యాప్త సమ్మె

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోనూరు పట్టణంలో నేడు సిఐటియు ఆధ్వర్యంలో మండల కార్యదర్శి జిపి వీరన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు రకాల లేబర్ కోడు లాను తీసుకొచ్చి కార్మికులకు అనేక రకాలుగా ఇబ్బందికి గురిచేస్తున్నారు కార్మికులు వారి హక్కులను కాపాడుకొనుటకు ఈనెల 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వీఆర్ఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని టైం స్కేల్ జీతాలు చెల్లించాలి డి ఏ ను జీతాలలో కలపాలి నైట్ డ్యూటీ అక్రమ డ్యూటీలు రద్దు చేయాలి రీ సర్వే టి ఏ డి ఏ లు చెల్లించాలి వీఆర్వో అటెండర్ రికార్డ్ అసిస్టెంట్ డ్రైవరు కంప్యూటర్ ఆపరేటర్ కాళీ పోస్టులో భర్తీలో అర్హులైన వీఆర్ఏలను నియమించాలి నామినీలను వీఆర్ఏ గా గుర్తించాలి ప్రమాదంలో మరణించిన వీఆర్ఏలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి వారు అన్నారు వీఆర్ఏల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కోడుమూరు




ప్రజా సమస్యల పరిష్కార వేదికలో.తాసిల్దార్ వెంకటేష్ నాయక్ గారికి ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి కుమార్. వీఆర్ఏ నాయకులు యుగంధర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పాలనాంశాలపై సమీక్ష



మనగళం శ్రీశైలం : శ్రీశైలాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలి. పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన ఉద్యోగులందరూ జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి. విధినిర్వహణలో పారదర్శకత ఉండాలి. పనులలో పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు ఉండాలి. కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు శ్రీశైలక్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి కూడా తమ తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు. భక్తులకు వసతి కల్పన, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఆ విధంగా సిబ్బంది అందరు కూడా కృషి చేయాలన్నారు. పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా ఈ రోజు (10.05.2024) కార్యనిర్వహణాధికారి దేవస్థాన పరిపాలనా సంబంధి అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభాగాధికారులందరు కూడా ఎప్పటికప్పుడు వారివారి విభాగాల సిబ్బందికి తగు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తింపజేయాలన్నారు. ఏ ఉద్యోగి కూడా తన విధినిర్వహణలో అలసత్వంతో ఉండకూడదన్నారు. ఉద్యోగులందరు కూడా జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా విధినిర్వహణలో పారదర్శకత ఎంతో ముఖ్యమన్నారు. కాగా రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా ఆయా మౌలికసదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగంవారు శాస్త్రీయ అంశాల ఆధారంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా రాబోవు అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రాభివృద్ధికి సంబంధించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అన్ని నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియలును వాడాలన్నారు. అదేవిధంగా పనులలో తప్పనిసరిగా పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ముఖ్యంగా ఆయా పనులలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో మరిన్ని శౌచాలయాలను నిర్మించాలన్నారు. విమానశ్రయాలలో ఉండేవిధంగా ఈ శౌచాలయాలు ఉండాలన్నారు. అనంతరం ఇటీవల పూర్తి చేయబడిన ఇంజనీరింగ్ పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, సమీపభవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. అన్నప్రసాదవితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా వంటకాలలో కూరగాయలను విరివిగా వాడాలన్నారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో ప్రతీ వంటకం కూడా ప్రతీ భక్తుడికి అందేవిధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. భక్తులు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం క్షేత్రపరిధిలోని పంచమఠాలు, మల్లమ్మమందిరం, గో సంరక్షణశాల, ఉద్యానవనాలు మొదలైనవాటిని దర్శించేవిధంగా భక్తులలో మరింత అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఉద్యానవనాలలో కూడా మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఉద్యానవనాలలోని నడకదారులలో బండపరుపులకు అవసరాన్నిబట్టి మరమ్మతులు చేయాలన్నారు. ఉద్యానవనాల చుట్టూ ఉన్న కటాంజనాలకు ఎప్పటికప్పుడు పెయింటింగ్ పనులు చేపడతుండాలన్నారు. ఆయా ఉద్యానవనాలలో మరియు తోటలలో మరిన్ని వృక్షజాతులను, ఔషధమొక్కలను, పండ్లమొక్కలను నాటాలన్నారు. ముఖ్యంగా శ్రీస్వామిఅమ్మవార్లకు కైంకర్యానికి వినియోగించే పూలమొక్కలను అధికసంఖ్యలో నాటాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో బిల్వం మొక్కలను ఎక్కువగా పెంచాలన్నారు. రాబోవు వర్షాకాలం ముగిసేలోగా క్షేత్రంలో కనీసం 3వేల మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మొక్కలునాటే కార్యక్రమం ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు. దేవతావృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, పూలమొక్కలు, పండ్లమొక్కలు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా మొక్కలు నాటాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ మొత్తం మొక్కలలో 30శాతం మేరకు దేవతావృక్షాలను నాటాలన్నారు. క్షేత్రపరిధిలోని పార్కింగు ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలలో నీడనిచ్చే చెట్లు నాటాలన్నారు. వలయరహదారికి ఇరుపువైపులా కూడా మరిన్ని నీడనిచ్చే మొక్కలను నాటాలన్నారు. రుద్రాపార్కులోని ఏకశిలా రుద్రదేవుని విగ్రహం ఎదురుగా రాతినందిని నెలకొల్పేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యానవనాలలో చిన్నపిల్లలు ఆడుకునేందుకు మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యానవనాలలో తిరగలి, రోకలి, కవ్వం, సన్నెకల్లు మొదలైన గృహోపకరణాల నమూనాలను ఉద్యానవనాలలో ఏర్పాటు చేయాలన్నారు. దీనివలన మన పూర్వజీవనాధారాలపై చిన్నపిల్లలలో అవగాహన కలుగుతుందన్నారు. గోశాలలో శుచి, శుభ్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనివలన గోశాలలో పవిత్రత వాతావరణం నెలకొంటుందన్నారు. ముఖ్యంగా గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులను వేయించాలని ఆదేశించారు. గోవుల సంరక్షణకు అవసరమైన ఔషధాలన్నింటిని తగినతంగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకార్యనిర్వహణాధికారి ఆర్.రమణమ్మ, అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.





# కర్నూలు నగరంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు, ఇంటర్నేషనల్ నర్సింగ్ డే కార్యక్రమం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కర్నూలు పట్టణంలో నేడు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు, ఇంటర్నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా, నర్సింగ్ అసోసియేషన్ ఆహ్వాన మేరకు, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ %మీూా% బొగ్గుల దస్తగిరి గారు హాజరై, ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముందుగా నర్సులు అందరికీ అంతర్జాతీయ నర్సింగ్ డే శుభాకాంక్షలు తెలియజేశారు, ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరం.1854 లో ఆమె ఇటలీలో జన్మించి, యుద్ధ సమయంలో అనేకమంది నర్సులను తీసుకెళ్లి చాలా సేవ కార్యక్రమాలు చేసింది. అలాగే నర్సులు తల్లితో సమానం. నర్సుల సేవ హుందాతనంతో,గౌరవంతో కూడుకొని పేషెంట్లు ఇంటికి వెళ్లే వరకు నర్సులు ప్రేమతో పలకరిస్తే ఆప్యాయంగా సేవలు చేస్తారు. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఏదో ఒక సమయంలో మనం నర్సుల సేవ పొందుతాము అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ వెంకటేశ్వర్లు గారు, %చీ+ూ% అధ్యక్షులు %జ.ఎ%. వెంగల్ రెడ్డి గారు, నర్సింగ్ సూపర్డెంట్ సావిత్రిబాయి గారు, మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు



# చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి. రవిగౌడ్

మన గళం : తొలగించిన స్థిరాస్తి వ్యాపారి గురునాథ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని నందనపల్లె గ్రామం భూపాల్ నగర్ వాసి రవి శంకర్ గౌడ్ ఆరోపించారు. తన పోలంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రుద్రవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 608-4లోని చెట్లను అక్రమంగా తొలగించారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రవి గౌడ్ కు 3 ఎకరాల 50 సెంట్ల భూమి ఉంది. ఈపోలంలో రవి గౌడ్ టెంకాయ చెట్లు సాగు చేస్తున్నారు. ఈపోలానికి సంబందించి ఆన్ లైన్ లో ఉన్న పొలం కన్న భూమి తక్కువగా ఉందని రవి తెలిపారు. తన పక్కన ఉన్న గురునాథ్ తన సరిహద్దులను తొలగించి పొలంలో తన పొలంలో ఉన్న 16 టెంకాయ చెట్లు, 2 దానిమ్మ చెట్లు తొలగించారని తెలిపారు. ఈవిషయం రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలియజేశానన్నారు. అధికారులు స్పందించి పొలం సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి వివాదం పరిష్కరించాలని రవి గౌడ్ తెలిపారు.



మంగళవారం
13 - 05 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా?



మన గళం  ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు.  మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం. రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సింద్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

## ఈ టీ అందరికీ మంచిది కాదట..!



మన గళం  ప్రస్తుత రోజుల్లో మనలో చాలా మంది సాధారణ టీకి బదులు లెమన్ టీని ఎంచుకుంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ జ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, శరీరం డిటాక్స్ అవడంలో సహాయపడతాయనే నమ్మకం వల్ల దీని వినియోగం పెరుగుతుంది. అయితే కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీన్ని తాగడం వల్ల మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. అలాంటి సందర్భాల్లో దీన్ని ఉపయోగించకపోవడం మంచిది. పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు.కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు.

# కాలం చేసిన వారి ఫొటోలు ఇంట్లో పెడుతున్నారా..

మన గళం : చనిపోయిన వారి ఫొటోలు ఇంట్లో ఉంచడం గౌరవప్రదమైన ఆచారం. అయితే, వాస్తు శాస్త్ర నియమాలను పాటించడం వల్ల ఈ ఆచారం ఇంట్లో సానుకూల శక్తిని నిలబెడుతుంది. ఫొటోలను సరైన దిశలో, తగిన సంఖ్యలో, గౌరవంగా ఉంచడం ద్వారా కుటుంబం శాంతి, శ్రేయస్సు పొందవచ్చు. ప్రతికూల శక్తిని నివారించడానికి, పడకగది, పూజా గది వంటి స్థలాల్లో ఫొటోలను ఉంచకూడదు. ఇంట్లో చనిపోయిన వారి ఫొటోలు ఉంచడం భారతీయ సంప్రదాయంలో సామాన్యమైన ఆచారం. చాలా మంది తమ వారిపై ఉన్న ప్రేమతో గుమ్మానికి ఎదురుగా కనిపించేలా ఫొటో ఫ్రేములను ఉంచుతుంటారు. ఇంకొందరు దేవుడి గదిలో పెడుతుంటారు. అయితే, ఇలా చేయడం ఎంత వరకు మంచిది? ఈ ఆచారం వెనుక ఆధ్యాత్మిక నమ్మకాలతో పాటు వాస్తు శాస్త్రం కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. చనిపోయిన వారి ఫొటోలు ఇంట్లో ఉంచడం వల్ల పూర్వీకుల జ్ఞాపకాలు నిలిచి ఉంటాయి. కుటుంబ సభ్యులు వారి సానుకూల గుణాలను గుర్తుచేసుకుంటారు. ఈ ఆచారం పూర్వీకుల పట్ల గౌరవాన్ని చూపిస్తుంది. వాస్తు శాస్త్రం ప్రకారం, ఫొటోలను దక్షిణ గోడపై ఉత్తరం వైపు చూసేలా ఉంచడం వల్ల వారి ఆత్మకు శాంతి చేకూరుతుంది. ఇది ఇంట్లో వారసత్వ భావాన్ని కాపాడుతుంది. కుటుంబ సభ్యులకు మనసు నెమ్మదిని ఇస్తుంది. కొన్ని నమ్మకాల ప్రకారం, పూర్వీకుల ఆశీస్సులు కుటుంబానికి శ్రేయస్సును తెస్తాయి. వాస్తు శాస్త్రం ప్రకారం, చనిపోయిన వారి ఫొటోలను సరైన స్థలంలో ఉంచకపోతే ఇంట్లో శక్తి సమతుల్యత దెబ్బతినవచ్చు. పడకగది, పూజా గది, లేదా ప్రధాన గదుల్లో ఫొటోలు పెట్టడం మంచిది కాదు. ఇది కుటుంబ సభ్యుల మనసులో బాధ, భయం కలిగించవచ్చు. ఫొటోలు ఎక్కువగా ఉంచడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరిగే అవకాశం ఉందని వాస్తు నిపుణులు హెచ్చరిస్తారు. పూజా గదిలో దేవుళ్లతో పాటు ఈ ఫొటోలను ఉంచి పూజించడం కూడా సరికాదు. ఇది దేవతల ఆగ్రహానికి కారణం కావచ్చని నమ్ముతారు. చనిపోయిన వారి ఫొటోలను ఉంచేటప్పుడు వాస్తు శాస్త్రం కొన్ని నియమాలను సూచిస్తుంది. ఫొటోలను దక్షిణ గోడపై ఉత్తరం వైపు చూసేలా వేలాడదీయడం ఉత్తమం. ఇలా చేయడం వల్ల ఆత్మకు శాంతి లభిస్తుందని నమ్మకం. ఒకటి లేదా రెండు ఫొటోలను మాత్రమే ఎంచుకుని, జాగ్రత్తగా ఉంచడం మంచిది. ఫొటోలను శు భ్రంగా ఉంచి, గౌరవంగా చూసుకోవాలి.



పగిలిన ఫ్రేములు లేదా దెబ్బతిన్న ఫొటోలను వెంటనే తొలగించాలి. ఇంటి ప్రధాన గదుల్లో ఫొటోలను ఎక్కువగా ప్రదర్శించకూడదు. ఆధ్యాత్మిక దృక్కోణంలో, చనిపోయిన వారి ఫొటోలు ఇంట్లో ఉంచడం వల్ల కుటుంబం వారి ఆత్మలతో సంబంధాన్ని కొనసాగిస్తుంది. కొన్ని సంప్రదాయాల్లో, ఈ ఫొటోల వద్ద దీపం వెలిగించడం వల్ల ఆత్మకు శాంతి చేకూరుతుందని చెబుతారు. ఈ ఆచారం కుటుంబ సభ్యులకు మానసిక బలాన్ని ఇస్తుంది. అయితే, ఈ ఫొటోలను దేవుళ్లతో సమానంగా పూజించడం సరికాదని ఆధ్యాత్మిక గురువులు సూచిస్తారు.

# విల్లు వంటి ఒంపులతో సొగసు బాణాలు సంధిస్తున్న ఈషా రెబ్బ..



మన గళం తన అందం, అభినయంతో కుర్రకారు మనసు దోచేయడం ఈమె ప్రత్యేకత. తెలుగు సినిమాల్లో హీరోయిన్ గా, సహాయనటిగా ఎన్నో సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగమ్మాయిగా తనకంటూ ఇండస్ట్రీలో ఓ మంచి గుర్తింపును సంపాదించుకుంది ఈ వయ్యారి. ఆమె ఎవరో కాదు.. ఓరుగల్లు పిల్ల ఈషా రెబ్బ. ఈమె కెరీర్, ఎడ్యుకేషన్, పుట్టినరోజు వంటి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

19 ఏప్రిల్ 1990 తెలంగాణలోని చారిత్రాత్మక నగరం వరంగల్ లో ఓ తెలుగు హిందూ కుటుంబంలో జన్మించింది అందాల భామ ఈషా రెబ్బ. ఈమె పెరిగింది మాత్రం హైదరాబాద్ నగరంలోనే. ఈ వయ్యారి వరంగల్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించింది. మాస్టర్స్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో డిగ్రీ పట్టా పొందింది. 2012లో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెరంగేట్రం చేసింది. అయితే హీరోయిన్ గా కెరీర్ మొదలైంది మాత్రం ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శత్వంలో వచ్చిన అంతక ముందు సినిమాతో.. ఇందులో సుమంత్ అశ్విన్ హీరో.

తర్వాత రొమాంటిక్–కామెడీ చిత్రం అమీ తుమీలో కథానాయకిగా మెప్పించింది. ఇందులో ఆమె నటనకు విస్తృత స్పందన లభించింది. మూడు అవార్డులు కూడా లభించాయి. మాయా మాల్, దర్శకుడు, ఆ, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. తర్వాత ఎన్టీఆర్ హీరోగా వచ్చిన అరవింద సామెత వీర రాఘవ నుంచి సెకండ్ హీరోయిన్ గా మారింది ఈ వయ్యారి. తర్వాత కొన్ని చిత్రం కూడా సెకండ్ హీరోయిన్?గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. 2023లో మామా మశ్చీంద్రలో మరోసారి కథానాయకిగా కనిపించింది. 3 రోజెస్, పిట్టా కథలు, మాయ బజార్ ఫర్ సేల్, దయ వంటి వెబ్ సిరీస్ ల్లో కూడా నటించింది. ప్రస్తుతం 3 రోజెస్ సీజన్ 2లో నటిస్తుంది.

## కొత్త కబుర్లు పంచుకున్న న్యాచురల్ స్టార్



మన గళం హిట్ 3 ది థర్డ్ కేస్ మొదటి వారంలోనే వంద కోట్ల గ్రాస్ దాటేసి విజయవంతంగా రెండో వారంలోకి అడుగు పెట్టేసింది. ఇండో పాక్ సరిహద్దుల్లో ఏర్పడిన యుద్ధ వాతావరణం వల్ల సినీ సెలబ్రిటీలు వీలైనంత ఈవెంట్లు లేకుండా చూసుకుంటున్నారు కానీ న్యాచురల్ స్టార్ నాని ఈ రోజు హిట్ 3 సక్సెస్ మీట్ పెట్టి ఇలా చేయడం వెనుక ఉద్దేశంతో పాటు కొత్త కబుర్లు పంచుకున్నాడు. పాకిస్థాన్ కు చాలా పద్ధతిగా ఇండియన్ ఆర్మీ బుద్ధి చెబుతోందని, శత్రుదేశం వల్ల ఒక భారతీయ సినిమా సెలబ్రేషన్ చేయలేదనే కారణం వాళ్లకు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే టీమ్ అందరితో డిస్కస్ చేసి ఇది ఏర్పాటు చేసినట్టు వివరించాడు. ఇక విశేషాల వైపు చూస్తే హిట్ 4లో ఏసిపి వీరప్పన్ గా చేయబోతున్న కార్తీతో ఏదో పెద్దదే ప్లాన్ చేస్తున్నాడు నాని. ఇంకా సినిమా చూడాల్సిన వాళ్ళు చాలా ఉన్నారు కాబట్టి ఎక్కువ డీటెయిల్స్ రివీల్ చేయలేదు. మిక్కీ జె మేయర్ ని తీసుకోవడం గురించి కామెంట్స్ వచ్చాయని, ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్స్ కి అతను ఎలా న్యాయం చేస్తాడని అన్నారని, కానీ ఇలాంటి వాటికి గతంలో పని చేసిన వాళ్ళను కాకుండా ఒక ఫ్రెష్ సౌండ్ కోసం మిక్కీని తీసుకొచ్చామని, అదిప్పుడు మంచి ఫలితాన్ని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశాడు. శైలేష్ కొలనుతో కామెడీ సినిమా ఉండొచ్చని, కాకపోతే ఎప్పుడనేది చెప్పలేనని అన్నాడు. ఈ వీకెండ్ కి హిట్ 3కి కీలకం కానుంది. కొత్త రిలీజులు సింగిల్, శుభంకు డీసెంట్ టాక్ వచ్చినప్పటికీ అవి మాస్ ని టార్గెట్ చేసినవి కాకపోవడంతో నానికి మరో ఛాన్స్ దక్కింది. ఎలాగూ ఆడియన్స్ కి ఎక్కువ ఆప్షన్స్ లేవు. బుకింగ్స్ మళ్ళీ ఊపందుకున్న వైనం బుక్ మై షోలో కనిపిస్తోంది. దీన్ని ఇంకాస్త బలంగా పుష్ చేసే ఉద్దేశంతో నాని విజయోత్సవం చేసుకున్నాడు.

## మీనమేషాలు లెక్కబెడుతున్న స్టారర్



మన గళం : చెప్పుకోదగ్గ క్యాస్టింగ్ ఉంది. విడుదల తేదీ ప్రకటిస్తే బిజినెస్ జరిగిపోతుంది. కానీ భైరవం టీమ్ మీనమేషాలు లెక్కబెడుతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కలయికలో రూపొందిన ఈ విలేజ్ డ్రామాని మరీ ఆర్ఆర్ఆర్ రేంజ్ లో మల్టీస్టారర్ అనలేం కానీ మినీ స్టారరని చెప్పొచ్చు. ఆల్రెడీ ఒక పాట చార్ట్ బస్టర్ అయ్యింది. పోస్టర్లు, టీజర్ జనంలో ఆసక్తిని పెంచాయి. తమిళ సూపర్ హిట్ గరుడన్ రీమేక్ గా రూపొందిన భైరవంకు నాంది ఫేమ్ విజయ్ కనకమేడల దర్శకత్వం వహించారు. శంకర్ కూతురు అదితి శంకర్ టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమవుతోంది. అన్నీ బాగానే ఉన్నా ఎలాంటి చప్పుడు చేయకుండా భైరవం ఇంత మౌనంగా ఎందుకు ఉందనే సందేహం రావడం సహజం. మంచు విష్ణుతో ఉన్న విభేదాల దృష్ట్యా కన్నప్పకు పోటీగా ఈ సినిమాని రిలీజ్ చేయాలని మనోజ్ పట్టుబడుతున్నట్టుగా ఒక వెర్షన్ ఉంది. అదే నిజమైతే జూన్ 27 అని ప్రకటించేయాలి. కానీ అలా జరగలేదు. వాస్తవమేంటో టీమ్ కే తెలుసు. ఇంకో వైపు ఓటిటి డీల్ ఎంతకీ తెగకపోవడం వల్లే నిర్మాత డేట్ వేయలేకపోతున్నారని ఇన్ సైడ్ టాక్. ఆశించిన దానికన్నా తక్కువ మొత్తం ఆఫర్ చేయడం వల్ల వేచి చూసే ధోరణిలో ఉన్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే డిలే వల్ల బజ్ తగ్గడం మొదలయ్యింది. చూస్తుంటే మేలో రావడం దాదాపు అసాధ్యమే. వచ్చే వారం స్లాట్ ఖాళీగా ఉన్నా భైరవం యూనిట్ నుంచి ఎలాంటి సౌండ్ లేదు. నెలాఖరులో 30న విజయ్ దేవరకొండ కింగ్ డమ్ ఉంది. ప్రస్తుతానికి వీళ్ళు అదే తేదీకి కట్టుబడ్డారు. ఒకవేళ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తే వాయిదా పడొచ్చు. అది కూడా ఇంకా తేలలేదు. జూన్ 20 కుబేర, సితారే జమీన్ పర్ ఉన్నాయి. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. అటుపై జూలైలో ఇంకా కష్టం. ఇంత స్పష్టంగా సమీకరణాలు కనిపిస్తుంటే భైరవం ఇంకా విడుదల తేదీ దోబూచులాడటం గమనార్హం. ఎక్కువ ఆలస్యం చేసినా ఉన్న బజ్ తగ్గిపోయే ప్రమాదముంది.

## 'థగ్‌లైఫ్' ఆడియో వేడుక వాయిదా




మన గళం కథానాయకుడు కమల్‌హాసన్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్‌లైఫ్'. ఈనెల 16న ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో జరగాల్సివుంది. భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కమల్‌హాసన్ ప్రకటించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 'ఆర్ట్ కెన్ వెయిట్%ౌ% ఇండియా కమ్స్ ఫస్ట్' అనే శీర్షికతో ఒక ప్రకటన విడుదల చేశారు. 'మన దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మే 16న జరగాల్సిన 'థగ్‌లైఫ్' ఆడియో విడుదలను వాయిదా వేస్తున్నాం. తిరిగి షెడ్యూల్ వివరాలను తెలుపుతాం. మన సైనికలు మన మాతృభూమి పరిరక్షణలో అంచంచలమైన ధైర్యంతో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తున్నారు. ఇది నిశ్శబ్ద సంఘీభావం కోసం నిర్ణయం తీసుకుంటున్నాం. వేడుకలకు ఇది సరైన సమయం కాదని నేను నమ్ముతున్నా. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. 'నాయగన్' (1987) వంటి హిట్ మూవీ తర్వాత 38 సంవత్సరాలకు మళ్లీ కమల్‌హాసన్–మణిరత్నం కాంబినేషన్‌లో 'థగ్‌లైప్' సినిమా రానుంది. శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యాలక్ష్మి, జోజు జార్జ్, అభిరామి, నాజర్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఉదయనిధి స్టాలిన్, ఆర్.మహేంద్రన్‌బీ శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మించిన నిర్మించిన ఈ సినిమా జూన్ 5న విడుదల కానుంది. ఎఆర్ రెహమాన్ సంగీత దర్శకుడిగా, రవి కె చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310